This Question Paper contains 4 Printed Pages.

# 20T(A)

# GENERAL SCIENCE, Paper - II

*(Telugu version)*

**Parts A and B**

**Time : 2½ Hours]** **[Maximum Marks : 50**

***Instructions :***

1. *Answer the questions under **Part-A** on a separate answer book.*
2. *Write the answers to the questions under **Part-B** on the Question Paper itself and attach it to the answer book of **Part-A**.*

---

## Part - A

***Time : 2 Hours*** ***Marks : 35***

### SECTION - I

*4×1=4*

**సూచనలు :**

1. ఈ క్రింది వానిలో ఏవేని **నాలుగు** ప్రశ్నలకు సమాధానములు వ్రాయండి.
2. ప్రతి ప్రశ్నకు **ఒక** మార్కు.

**1.** మానవునిలో ఏవైనా రెండు విసర్జకావయవాల పేర్లు రాయండి.

**2.** మీకు తెలిసిన ఆహారపు గొలుసులోని ఉత్పత్తిదారులు మరియు వినియోగదార్ల పేర్లను రాయండి.

**3.** గుండె నుండి శరీర భాగాలకు రక్తాన్ని చేరవేసే రక్తనాళాలు ఏవి?

**4.** మీ పరిసరాలలో నీవు పరిశీలించిన ఏయే మొక్కలు ఔషధాల తయారీలో ఉపయోగపడతాయి?

**5.** మీ అమ్మమ్మ తాతయ్యల నుండి, మీ అమ్మా నాన్నల నుండి లక్షణాలు నీకు ఎలా సంక్రమించాయి?

**6.** నీవు మీ పాఠశాల గ్రంథాలయం నుండి సేకరించిన సమాచారం ఆధారంగా వెన్నుపాము నియంత్రించే చర్యలను రాయుము.

## SECTION - II

*5×2=10*

సూచనలు :

1. ప్రతి గ్రూప్ (**A** మరియు **B**) నుండి కనీసము **రెండు** ప్రశ్నలను తీసుకొని మొత్తం **ఐదు** ప్రశ్నలకు సమాధానములు వ్రాయండి.
3. ప్రతి ప్రశ్నకు **రెండు** మార్కులు.

### GROUP - A

**7.** చిత్రపటం సహాయంతో క్లోరోప్లాస్టుల (హరిత రేణువు) నిర్మాణం గురించి వివరించండి.

**8.** మెండల్ బఠాణీ మొక్కలోని ఏయే లక్షణాలను ప్రయోగాల కోసమై ఎన్నుకున్నాడు?

**9.** దోమల జనాభాను నియంత్రించుటకు ఏయే చర్యలు చేపట్టాలి?

**10.** ఒక కుండీలోని మొక్కను మీ తరగతి గదిలోని కిటికీ పక్కన ఉంచితే ఏం జరుగుతుంది? ఈ ప్రక్రియను ఏమంటారు?

### GROUP - B

**11.** వివిధ కుటుంబ నియంత్రణ మార్గాల గురించి తెలుసుకొనుటకు నీవు డాక్టర్‌ను ఏయే ప్రశ్నలు అడుగుతావు?

**12.** నీవు మీ పాఠశాలలో అగ్గిపుల్ల స్టెతస్కోప్‌ను ఏ విధంగా తయారు చేసావు?

**13.** చిన్న ప్రేగులోని ఆంత్రచూషకాల నిర్మాణాన్ని తెలిపే చిత్రం గీచి, భాగములు గుర్తించండి.

**14.** అసంకల్పిత ప్రతీకార చర్యలో వెన్నుపాము పాత్రను ఏ విధంగా అభినందిస్తావు?

## SECTION - III

*4×4=16*

సూచనలు :

1. ప్రతి గ్రూప్ నుండి రెండేసి ప్రశ్నలను తీసుకొని మొత్తం **నాలుగు** ప్రశ్నలకు సమాధానములు వ్రాయండి.
2. ప్రతి ప్రశ్నకు **నాలుగు** మార్కులు.

### GROUP - A

**15.** శ్వాసక్రియలో ఉపజిహ్వక, ఉదర వితానముల పాత్ర ఏమిటి?

**16.** వేరుపీడనం అంటే ఏమిటి? ఇది మొక్కకు ఏ విధంగా ఉపయోగపడుతుంది?


**17.** కిరణ జన్య సంయోగక్రియలో గాలి ప్రధాన పాత్రను పోషిస్తుందని తెల్పుటకు ప్రీస్ట్లీ చేసిన గంటజాడీ, పుదీనా మొక్క ప్రయోగాన్ని రాయండి.

**18.** (A) ఈ ప్రయోగం యొక్క ఉద్దేశ్యం ఏమిటి?

(B) థర్మామీటర్ రీడింగ్‌లో ఏ విధమైన మార్పు ఉంటుంది?

(C) ఈ ఉష్ణం ఎక్కడి నుండి వచ్చిందని మీరు భావిస్తున్నారు?

(D) ప్రయోగం చేసేటప్పుడు మనం తీసుకోవాల్సిన జాగ్రత్త ఏమిటి?




## GROUP - B

**19.** మాస్టికేషన్ అంటే ఏమిటి? అందుకు తోడ్పడే వివిధ రకాల దంతాలను గురించి వివరించండి.


**20.** పర్యావరణ పరిరక్షణకు అవసరమయ్యే నాలుగు 'R' ల గురించి రాయండి.

**21.** (*a*) X క్రోమోజోమ్ ఉన్న శుక్రకణం X క్రోమోజోమ్ ఉన్న అండంతో కలిసి ఫలదీకరణం జరిగితే పుట్టే బిడ్డ ఎవరు?

(*b*) శిశువు లింగ నిర్ధారణ చేసేది అమ్మా నాన్నలలో ఎవరు?

(*c*) ఆడపిల్ల పుట్టిందని స్త్రీని నిందించడం సరైనదేనా?

(*d*) మనలో ఉన్న లక్షణాలన్నీ మన తల్లిదండ్రులని పోలి ఉంటాయా?




**22.** జీవ వైవిధ్యాన్ని కాపాడడానికి నీ వంతుగా నీవు చేస్తున్న ప్రయత్నాలేవి?

## SECTION - IV

*1×5=5*

**సూచనలు :**

1. క్రింది ప్రశ్నలలో ఏదేని **ఒకదానికి** సమాధానం వ్రాయండి.
2. ప్రశ్నకు **ఐదు** మార్కులు.

**23.** మానవుని విసర్జన వ్యవస్థ పటము గీసి భాగములను గుర్తించండి.

**24.** మానవ శుక్రకణం పటం గీచి, దానిని గురించి రాయండి.

This Question Paper contains 4 Printed Pages.

# 20T(B)

## GENERAL SCIENCE, Paper-II

*(Telugu version)*

**Parts A and B**

**Time : 2½ Hours]** **[Maximum Marks : 50**

**గమనిక :** ఈ క్రింది ప్రశ్నలకు సమాధానములను ఎదురుగా గల ఖాళీలలో వ్రాసి **Part-B** ప్రశ్న పత్రాన్ని **Part-A** జవాబు పత్రానికి జత చేయుము.

---

## Part - B

***Time : 30 minutes*** ***Marks : 15***

**సూచనలు :**
1. అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.
2. ప్రతి ప్రశ్నకు ½ మార్కు.
3. బహుళైచ్ఛిక ప్రశ్నలకు సమాధానం వ్రాసేటప్పుడు 'క్యాపిటల్ లెటర్స్' ని మాత్రమే వాడాలి.
4. దిద్దబడిన మరియు చెరిపివేసి రాయబడిన సమాధానములకు మార్కులు ఇవ్వబడవు.

**I. ఈ క్రింది ప్రశ్నలకు సరియైన సమాధానమును ఎన్నుకొని దానిని సూచించు అక్షరమును (A, B, C, D) బ్రాకెట్లలో పెద్ద అక్షరములో (Capital Letter) వ్రాయండి.** *20×½=10*

**1.** క్రింది వానిలో పరాన్న జీవి [ ]

(A) ఈస్ట్ (B) పుట్టగొడుగు

(C) కస్క్యుట (D) జలగ

**2.** స్టెతస్కోప్‌ను కనుగొన్న శాస్త్రవేత్త [ ]

(A) రెనె లెన్నెక్ (B) విలియం హార్వే

(C) మాల్పీజీ (D) ఫాబ్రిసి

**3.** మెదడులో అతి పెద్ద భాగం [ ]

(A) ముందు మెదడు (B) మధ్య మెదడు

(C) వెనుక మెదడు (D) కపాలం

**4.** గర్భస్థ శిశువు పెరుగుదలపై ప్రభావాన్ని చూపేవేవి? [ ]

(A) సిగరెట్ పొగలో రసాయనాలు (B) ఆల్కహాల్

(C) మందులు (D) పైవన్నీ

**5.** నాలుక రుచి గ్రాహకం, కనుక రుచిని గ్రహించుటలో ఏ నాడి ముఖ్యమైనది? [ ]

(A) 6వ కపాలనాడి (B) 5వ కపాలనాడి

(C) 10వ కపాలనాడి (D) దృక్ నాడి

**6.** తరిగిపోని ఇంధన వనరుకు ఉదాహరణ [ ]

(A) సహజవాయువు (B) పెట్రోలు

(C) సౌరశక్తి (D) వంటచెరకు

**7.** మీ ఆహారంలో విటమిన్ 'A' లోపించినట్లైతే వచ్చే వ్యాధిలో ఏ లక్షణాలు ఉండవచ్చు? [ ]

(A) తక్కువ కాంతిలో చూడలేకపోవుట (B) ఆకలి లేకపోవడం

(C) వెలుతురు చూడలేకపోవడం (D) నీటి విరేచనాలు

**8.** ఎండలో పెరిగే మొక్కలను నీడలో ఉంచితే ఏమౌతుంది? [ ]

(A) మొక్క చనిపోతుంది (B) బాగా పెరుగుతుంది

(C) పొట్టిగా మారుతుంది (D) పైవేవీ కాదు

**9.** భూమిపై ఆకుపచ్చని మొక్కలు లేకపోతే ఏమౌతుంది? [ ]

(A) ప్రాణికోటికి $O_2$ అందదు. (B) ప్రాణికోటికి $CO_2$ అందదు.

(C) ప్రాణికోటికి $N_2$ అందదు. (D) పైవన్నీ

**10.** నడవడం, పరిగెత్తడం వంటి సమయాలలో రక్తపీడనం ఏ విధంగా ఉంటుంది? [ ]

(A) సాధారణంగా (B) తక్కువగా

(C) ఎక్కువగా (D) పైవేవీ కాదు

**11.** రక్తంలోని వ్యర్థ పదార్థాలను ఏ విధంగా గుర్తిస్తారు? [ ]

(A) స్కానింగ్ ద్వారా (B) మూత్ర పరీక్ష ద్వారా

(C) థర్మామీటర్ తో (D) రక్త పరీక్ష ద్వారా

**12.** నోటిలో ఆహారం ఉన్నప్పుడు లాలాజలం పరిమాణం [ ]

(A) మారదు (B) తగ్గుతుంది

(C) పెరుగుతుంది (D) పైవేవీ కాదు

13. భూగర్భ జల మట్టాలను పెంచాలంటే ..... [ ]

(A) బావులు తవ్వాలి
(B) కాలువలు తవ్వాలి
(C) రోడ్లను తవ్వాలి
(D) ఇంకుడు గుంతలు తవ్వాలి

14. క్రింది వానిలో ప్రాథమిక వినియోగదారులు [ ]

(A) కుందేలు
(B) పులి
(C) కప్ప
(D) పాము

15. క్రిమి సంహారకాల వాడకాన్ని పూర్తిగా ఆపివేయడం అంటే ..... [ ]

(A) పురుగుమందుల వాడకంపై నియంత్రణ
(B) పురుగుమందుల నిషేధం
(C) పర్యావరణ స్నేహపూర్వక వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం
(D) జీవరసాయనాల పరిశ్రమలను మూసివేయించడం

16. ప్రోటీన్ల లోపం వలన కలిగే వ్యాధి [ ]

(A) క్వాషియార్కర్
(B) మెరాస్మస్
(C) స్థూలకాయత్వం
(D) అనీమియా

17. మానవులలో గర్భావధి కాలం [ ]

(A) 330 రో॥
(B) 20 రో॥
(C) 280 నె॥
(D) 280 రో॥

18. రెండవ మెదడుగా పిలువబడేది [ ]

(A) కపాలంలోని మెదడు
(B) జీర్ణనాళంలోని నాడీవ్యవస్థ
(C) కేంద్రీయ నాడీవ్యవస్థ
(D) అంతఃస్రావీ వ్యవస్థ

19. DNA నిర్మాణాన్ని కనుగొన్న శాస్త్రవేత్త [ ]

(A) వాట్సన్
(B) క్రిక్
(C) పై ఇద్దరూ
(D) వీరిద్దరూ కాదు


20. నేల సంరక్షణా పద్ధతి [ ]

(A) కాంటూర్ పద్ధతి
(B) గడ్డి మొక్కల పెంపకం
(C) పంటమార్పిడి పద్ధతి
(D) పైవన్నీ

**II. క్రింది ఖాళీలను సరియైన పదాలతో పూరించండి. ప్రతి ప్రశ్నకు ½ మార్కు.** $5 \times ½ = 2½$

**21.** లాలాజలం pH స్వభావం ..........................................................

**22.** పటంలో కనిపించే గ్రంథి ..........................................................



**23.** వరి సాగు .......................................................... ప్రదేశాలకు అనువైనది.

**24.** క్రిందనివ్వబడిన లోగోని గుర్తించి పేరు వ్రాయండి. ..........................................................



**25.** సన్నకారు రైతులు నీటి ఎద్దడిని తట్టుకోవాలంటే ఏమి చేయాలి?

..........................................................

**III. క్రింది వాటిని జతపరచండి. ప్రతి ప్రశ్నకు ½ మార్కు.** $5 \times ½ = 2½$

| | *Group - A* | | | *Group - B* |
|---|---|---|---|---|
| **26.** | పీయూష గ్రంథి | [ ] | (A) | ప్రొజెస్టిరాన్ |
| **27.** | థైరాయిడ్ | [ ] | (B) | అడ్రినలిన్ |
| **28.** | స్త్రీ బీజకోశం | [ ] | (C) | FSH |
| **29.** | ముష్కాలు | [ ] | (D) | థైరాక్సిన్ |
| **30.** | అడ్రినల్ గ్రంథి | [ ] | (E) | టెస్టోస్టిరాన్ |
| | | | (F) | ఇన్సులిన్ |